# **వికాస్ సంఘర్ష్ సమితి** పేరుతో మొదలవుతున్న

## మరొక సల్వాజుడుంకు వ్యతిరేకంగా పోరాడండి!

**ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, ప్రగతిశీల మేధావులు, రచయితలు, అధ్యాపకులు, న్యాయవాదులు, పాత్రికేయులకూ, ప్రజాస్వామిక, మానవ హక్కుల, ఆదివాసీ, ఆదివాసేతర సామాజిక సంఘాలకూ, సర్వ ఆదివాసీ సమాజానికీ, సర్వ సమాజానికీ పిలుపు.**

**దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ,**

**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)**

## వికాస్ సంఘర్ష్ సమితి పేరుతో మొదలవుతున్న మరొక సల్వాజుడుంకు వ్యతిరేకంగా పోరాడండి!

**ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, ప్రగతిశీల మేధావులు, రచయితలు, అధ్యాపకులు, న్యాయవాదులు, పాత్రికేయులకూ, ప్రజాస్వామిక, మానవ హక్కుల, ఆదివాసీ, ఆదివాసేతర సామాజిక సంఘాలకూ, సర్వ ఆదివాసీ సమాజానికీ, సర్వ సమాజానికీ పిలుపు.**

జీరంఘాటిలో పీఎల్‌జీఏ చేతిలో మట్టికరిచిన ప్రజా శత్రువు, దోపిడీ పాలక వర్గాల నెంబర్ వన్ దళారీ మహేంద్ర కర్మ కొడుకు ఛవీంద్ర కర్మతో పాటు చౌతరామ్ అట్టామి, పి. విజయ్, సత్తార్ అలీ వంటి ప్రాణాలతో మిగిలిన గ్యాంగ్ లీడర్లు, భాజపా గూండాలు బస్తర్‌లో 'శాంతి', 'అభివృద్ధి'ల కోసమంటూ వికాస్ సంఘర్ష్ సమితి పేరుతో సల్వాజుడుం-2ను ప్రారంభిస్తున్నట్టుగా మే5న ప్రకటించిన విషయం ఈపాటికి మీకందరికీ తెలిసే వుంటుంది. హిందూ ఫాసిస్ట్ భాజపా ప్రభుత్వ పరిరక్షణలోని, కాంగ్రెస్‌కు చెందిన కర్మ కుటుంబీకుల, భాజపా గూండాల, ప్రజా వ్యతిరేక పెత్తందార్ల సంఘటిత హంతకుల-గూండాల ముఠాయే ఈ వికాస్ సంఘర్ష్ సమితి. నిజానికిది ప్రస్తుతం కొనసాగుతున్న గ్రీన్‌హంట్ పాశవిక సైనిక నిర్బంధ క్యాంపెయిన్‌ను మరింత ఉధృతం చేయడానికి ఉద్దేశించినదే.

### ఇంకొక సల్వాజుడుం ఎందుకు?

దండకారణ్యంలోని ప్రకృతి సంపదలను, వనరులను దేశీయ-విదేశీయ పెట్టుబడిదారీ సంస్థలకు కట్టబెట్టడమూ; నిజమైన అభివృద్ధి, స్వపరిపాలన దిశలో దండకారణ్యంలో నూతనంగా అంకురిస్తున్న ప్రజా రాజ్యాధికార అంగాలు - జనతన సర్కార్లను నిర్మూలించడమూ 'శాంతి', 'అభివృద్ధి' పేరుతో ముందుకు తెస్తున్న సల్వాజుడుం-2 ఉద్దేశం.

ఎన్నో వనరులకు నిలయమైన దండకారణ్య ప్రాంతంలో టాటా, ఎస్సార్, జిందల్, మిత్తల్, నికో తదితర దళారీ నిరంకుశ పెట్టుబడిదారుల, టీపీజీ వంటి బహుళ జాతి కంపెనీల పెట్టుబడుల మార్గాన్ని సుగమం చేయడమే దీని అసలు ఉద్దేశం. ఈ కంపెనీలతో ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల ఎంఓయూలు చేసుకుంది. టాటా, ఎస్సార్‌లతో మాత్రమే ఉక్కు పరిశ్రమల కోసం 17 వేల కోట్ల ఎంఓయూలు జరిగాయి. ఒక అంచనా ప్రకారం ఈ కార్పొరేట్ సంస్థల కోసం దాదాపు లక్ష ఎకరాల భూమి గుంజుకోవడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ భూమిలో అధిక భాగం ఆదివాసులదే. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్, పెసా చట్టాల ద్వారా ఆదివాసులకు కల్పించబడ్డ హక్కులను హరిస్తూ ఇదంతా జరిగిపోతున్నది. బస్తర్ ప్రాంతంలో ఈ కొన నుంచి ఆ కొన వరకూ వ్యాపించి వున్న రావ్‌ఘాట్, చార్‌గావ్, బర్‌బస్‌పుర్, కువ్వె, బుధియారి మాడ్, ఆమ్‌దాయి, తులాడ్, రాజ్‌నంద్‌గావ్‌లోని పల్లెమాడ్ సహా ఇరవైకి పైగా ఇనుప ఖనిజ గనులు, గడిచిరోలిలోని సూర్జాగఢ్ సహా మరి కొన్ని గనులను దేశీయ, విదేశీయ పెట్టుబడిదారులకు లీజులకు ఇచ్చారు. దీనితో పాటు టాటా, ఎస్సార్ తదితర కంపెనీలతో, ఎన్ఎమ్‌డీసీతో భారీ ఉక్కు పరిశ్రమలు స్థాపించడానికి ఎమ్ఓయూలు చేసుకున్నారు. వనరులను చౌకగా దోచుకొని, తరలించుకుపోవడానికీ, ప్రభుత్వ సాయుధ బలగాల రాకపోకలను సుగమం చేయడానికే దల్లీ-రావ్‌ఘాట్-జగదల్‌పుర్ రైలు మార్గాన్ని బలప్రయోగంతో వేస్తున్నారు. ప్రాచీన ఆదివాసీ తెగల్లో ఒకటైన మాడియా తెగ ప్రజలు నారాయణ్‌పూర్ జిల్లాలోని మాడ్ ప్రాంతంలో శతాబ్దాల తరబడి నివసిస్తున్నారు. ఈ ప్రాంతంలోని నాలుగో వంతు భాగంలో సైనిక శిక్షణా శిబిరం పేరుతో సైనిక స్థావరాన్ని నెలకొల్పే పథకం అమలు జరుగుతున్నది. ఈ అన్ని ప్రాజెక్టులకు వ్యతిరేకంగా ప్రజా ఆందోళన కొనసాగుతున్నది. ఈ ప్రాజెక్టులను ప్రారంభించడం కోసమే రాష్ట్ర పోలీసు బలగాలూ, సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ తదితర కేంద్ర అర్ధ సైనిక బలగాలకు చెందిన పోలీసు స్టేషన్లు, క్యాంపులు పదుల సంఖ్యలో వెలిశాయి. ఈ పరంపర ఇప్పటికీ కొనసాగుతున్నది. ఈ స్టేషన్లు, క్యాంపులలోని బలగాలు గస్తీ పేరుతో నిరంతరం గ్రామాల మీద దాడులు చేస్తున్నాయి. విచక్షణా రహితమైన బూటకపు ఎన్‌కౌంటర్లు, హత్యాకాండలు, అరెస్టులు ఇక్కడ సాధారణ విషయాలయ్యాయి. ప్రజలు ఈ నిర్బంధాన్ని ప్రతిఘటిస్తూనే నిర్వాసిత వ్యతిరేక పోరాటాలను ఉధృతం చేస్తున్నారు. ఇటీవలి కేంద్ర ప్రభుత్వ భూ స్వాధీన చట్టానికి వ్యతిరేకంగా కూడా ఇక్కడి ప్రజలు ఆందోళనలో ముందున్నారు. దేశీయ, విదేశీయ కార్పొరేట్ సంస్థల ప్రధాన సేవకుడు నరేంద్ర మోడీ దంతెవాడ పర్యటనకు కొంచెం ముందుగా సల్వాజుడుంను ప్రకటించబడాన్ని ఈ నేపథ్యం నుండే అర్థం చేసుకోవాలి.

### పాలక వర్గాలు వల్లించే శాంతి, అభివృద్ధిల అర్థమేంటి?

ప్రజలపై కొనసాగుతున్న హింస, దోపిడీ, అత్యాచారాలు, పీడన, నిర్బంధాలను ప్రశ్నించకుండా నిశ్శబ్దంగా భరించడమే పాలక వర్గాలు కోరుకునే శాంతి. ప్రశ్నిస్తే శాంతికి భంగం వాటిల్లుతుంది. ప్రశ్నించేవాళ్లు, వ్యతిరేక స్వరం వినిపించే వాళ్లు ఉగ్రవాదులో, తీవ్రవాదులో, నక్సలైట్లో, మావోయిస్టులో అవుతారు. నిర్బంధానికీ గురవుతారు. వాళ్ల శాంతి అంటేనే హింస. పోరాడే ప్రజల నోళ్లు మూయిస్తేనే వాళ్లకు శాంతి. పెట్టుబడిదార్ల లాభాల కోసం సాధారణ ప్రజలను ఆకలి, పేదరికం, అవమానాలు, అంతిమంగా చావులకు గురిచేస్తున్నారు.

దోపిడీ ప్రభుత్వాలు వల్లించే అభివృద్ధి అంటే - భూస్వాముల, దళారీ నిరంకుశ పెట్టుబడిదార్ల, సామ్రాజ్యవాదుల, పార్లమెంటరీ పార్టీల నాయకుల, ఉన్నతాధికార్ల అభివృద్ధి. భారీ పరిశ్రమలు, భారీ గనులు, భారీ ఆనకట్టలు, ప్రత్యేక ఆర్థిక మండలాలు, పారిశ్రామిక

కారిడార్లు, అణు ప్రాజెక్టులు, సైనిక స్థావరాలు, వాయు సేనా స్థావరాలు, సైనిక శిక్షణా కేంద్రాలు, తళ తళ మెరిసే విశాలమైన రోడ్లు, సూపర్ హైవేలు, ఫైవ్ స్టార్ హోటల్స్, ఆకాశ హర్మ్యాలు, మొబైల్ టవర్స్, కార్పొరేట్ బ్యాంకులు, పోలీసు స్టేషన్లు, క్యాంపులే అభివృద్ధికి కొలమానాలు.

అభివృద్ధి అంటే ప్రజల జల్-జంగల్-జమీన్, ఖనిజ సంపదలను మింగడం. పర్యావరణాన్ని ధ్వంసం చేయడం. పెట్టుబడిదార్ల లాభాపేక్షలో ప్రకృతి వనరులను అవివేకంగా, విచక్షణారహితంగా కొల్లగొట్టడం వల్ల పర్యావరణానికి పూడ్చుకోలేని నష్టం జరుగుతున్నది. ఉదాహరణకు, రావ్‌ఘాట్ కొండలను రుతుపవన వర్షాలకు మొత్తం ఆసియాలోనే విశిష్టమైనవిగా భావిస్తారు. ఈ పర్వత శ్రేణులను డొల్ల చేయడం మూలంగా బస్తర్ రుతుపవనాలు తీవ్రంగా ప్రభావితం కానున్నాయి. బైలాడిల్లా గనుల మూలంగా బస్తర్ సాధారణ ప్రజలకు ఎంత వినాశనం జరిగిందో అందరికీ తెల్సిందే. బైలాడిల్లా నుండి విశాఖపట్టణం వరకూ వేసిన ఎస్సార్ పైప్ లైన్ మూలంగా బస్తర్ భూగర్భ జలాలు తగ్గిపోతున్న విషయం తెలియంది కాదు. ఎస్సార్ కంపెనీ ఇనుప ఖనిజాన్ని రైలు ద్వారా తరలిస్తే ప్రతి టన్నుకు 350 రూపాయలు ఖర్చవుతుంది. ప్రతి టన్నును 50 రూపాయల ఖర్చుతో చౌకగా తరలించడానికి మాత్రమే ఈ పైప్‌లైన్. బైల్‌డిల్లా ఇనుప ఖనిజాన్ని శుభ్రం చేయడం వల్ల మలింగేర్ నది ఎంతగా కాలుష్యం అయిపోయిందంటే మనుషులు కాదు కదా కనీసం జంతువులు, పశు వులు-పక్షులు తాగడానికి, ఇతర అవసరాలు తీర్చుకోవడానికి కూడా పనికిరాకుండా పోయింది. బైలాడిల్లా ఎర్ర రంగు నీళ్లతో ప్రభావితం అవుతున్న ప్రజలు నిరంతరం పోరాడుతూనే వున్నారు. రావ్‌ఘాట్ ప్రాజెక్టు వల్ల మేండకి నది పరిస్థితి కూడా ఇలాగే కాబోతున్నది. మొత్తంగా ప్రజలను నిర్వాసితులను చేసి వాళ్ల జీవితాలను ఛిన్నాభిన్నం చేయడమే పాలకుల అభివృద్ధి.

దేశ ప్రజలందరికీ తిండి, నీళ్లు, బట్టా, ఇండ్లు, భూమి, విద్య, వైద్యం, ఉపాధి, నీటిపారుదల వంటి మౌలిక సదుపాయాలు కల్పించడమే నిజమైన అభివృద్ధి. కానీ దోపిడీ ప్రభుత్వాలకు సాధారణ ప్రజల మౌలిక సదుపాయాల గురించీ, వాళ్ల సమస్యల గురించి ఏమీ పట్టదు. ప్రజలను విప్లవోద్యమం నుంచి తప్పుదోవ పట్టించే, దూరం చేసే, ఒక చిన్న సెక్షన్‌ను తమ వైపు ఆకర్షించే దురుద్దేశంతో ఉద్యమ ప్రాంతంలో బూటకపు సంస్కరణ పథకాలను అమలు చేస్తున్నారు. దేశీయ, విదేశీయ పెట్టుబడిదారులకు, నిర్బంధ పాలక యంత్రాంగానికి అవసరమైన రోడ్లు, మొబైల్ టవర్లు, పోలీసు క్యాంపులు, రైల్వే లైన్లు, నీటి ప్రాజెక్టులు వంటి ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను నిర్మించడం కోసం వేల కోట్లు ఖర్చు చేస్తున్నారు. కాగా సాధారణ ప్రజల మౌలిక సదుపాయాలకేమో బడ్జెట్లో తక్కువ మొత్తాన్ని కేటాయిస్తున్నారు. ఆ కాస్త కూడా పై నుండి కిందికి అంటే గ్రామ స్థాయికి చేరేప్పటికీ నాలుగో వంతు కంటే తగ్గిపోతున్నది. ఒక అంచనా ప్రకారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 25 లక్షలకు పైగా ప్రజలు పిల్లా జెల్లను వదిలి పొట్టకూటి కోసం ఎక్కడెక్కడికో వలస పోతున్నారు. అక్కడ దోపిడీ, అత్యాచారాలకూ బలవుతున్నారు. విస్తృత ప్రచారాన్ని పొందిన మన్‌రేగా కానీ, మరొక ప్రభుత్వ పథకం కానీ ఈ వలసను ఆపడంలో విఫలమయ్యాయి. రైతుల ఆత్మహత్యల విషయంలో ఛత్తీస్‌గఢ్ ఏ ఇతర రాష్ట్రం కంటే వెనుకబడి లేదు. అధ్యాపకులు సహా ఉ ద్యోగులందరూ అసంఖ్యాక సమస్యలతో సతమతమవుతున్నారు. ఈ సమస్యలకు ఏకైక పరిష్కారంగా ప్రభుత్వాలు లాఠీలూ, జైళ్లూ, తూటాలనే ప్రయోగిస్తున్నాయి. పీడక, పాలక వర్గాల ప్రతినిధులైన దోపిడీ ప్రభుత్వాల నుండి ప్రజల నిజమైన అభివృద్ధిని ఆశించలేం.

ప్రభుత్వ సాయుధ బలగాల భయోత్పాత, హింసాత్మక ముఖాలపై ముసుగు వేసే విఫల ప్రయత్నంలో భాగంగా సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలను నిర్వహిస్తున్నారు. ప్రజల రక్తంతో తడిసిన సాయుధ బలగాల చేతులతో సామాన్లను పంపిణీ చేయిస్తున్నారు. అందువల్ల సల్వాజుడుం శాంతి అభియాన్ కాదూ, అభివృద్ధి కోసమూ కాదు.

### దండకారణ్య ప్రజలకు నిర్బంధం కొత్తది కాదు

గడిచిన 35 ఏండ్ల బస్తర్ విప్లవోద్యమ చరిత్రలో ఇక్కడి పోరాట ప్రజలు ఎన్నో నిర్బంధ అభియాన్లను భరించారు. సాహసంతో తలపడి, వాటిని ఓడించిన అనుభవం కూడా వాళ్లు గడించారు.

**జన జాగరణ్ పేరుతో ప్రజలపై నిర్బంధం:** 1990-91లో ముందుకొచ్చిన మొదటి 'జన్ జాగరణ్' గూండాలు ప్రజా సంఘాలకు చెందిన పలువురు కార్యకర్తలను, నాయకులను దారుణంగా హత్య చేశారు. వందలాది మందిని కొట్టారు, క్రూరంగా చిత్రహింసలు పెట్టారు. పదుల సంఖ్యలో మహిళలపై అత్యాచారాలు చేశారు. పార్టీ నేతృత్వంలో పోరాట ప్రజలు పై నిర్బంధ క్యాంపెయిన్‌ను ఓడించారు. మళ్లీ 1997-98లో రెండో 'జన్‌జాగరణ్' అభియాన్‌ను కూడా పార్టీ నేతృత్వంలో బస్తర్ పోరు ప్రజలు అతి తక్కువ కాలంలోనే ఓడించారు.

### గత సల్వాజుడుం శాంతి-అభివృద్ధిల అభియాన్‌గా వుండిందా?

సల్వాజుడుం శాంతి అభియాన్ కాదూ, దానికి ప్రజల అభివృద్ధితో ఎటువంటి సంబంధమూ లేదు. నిజమైన శాంతి కోసం, నిజమైన అభివృద్ధి కోసం పోరాడే ప్రజలను అణచివేసే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడిపించిన ఫాసిస్ట్ సైనిక, నిర్మాణ నిర్బంధ అభియాన్ అది. 2005 జూన్‌లో మొదలయి నాలుగేళ్ల పాటు నడిచిన సల్వాజుడుం కోసం సీఆర్‌పీఎఫ్‌తో పాటు నాగా, మిజో బెటాలియన్లను మోహరించారు. పాఠశాల భవనాలను సాయుధ బలగాల స్థావరాలుగా మార్చారు. ఈ కాలంలో ప్రభుత్వ సాయుధ బలగాలూ, సల్వాజుడుం

## పాలక వర్గాలు కోరుకుంటున్న శాంతి ఇదే






## ఇదీ పాలక వర్గాలు చేస్తున్న అభివృద్ధి




## సహాయ శిబిరాల పేరుతో నిర్బంధ కూపాలు




గూండాల పాశవిక దాడుల్లో 700 గ్రామాలు ధ్వంసం అయ్యాయి. పదిహేను వందలకు పైగా ప్రజలను ఆటవికంగా చంపారు. హతుల్లో రెండేళ్ల పిల్లల నుండి 70 ఏండ్ల వృద్ధుల వరకూ వున్నారు. పదుల సంఖ్యలో హత్యాకాండలకు పాల్పడ్డారు. వందలాది మందిని చట్టవిరుద్ధంగా అరెస్టు చేసి బూటకపు కేసుల్లో ఇరికించి జైళ్లల్లో కుక్కారు. తప్పుడు సాక్ష్యాలతో ఎందరికో సుదీర్ఘ, జీవిత ఖైదు శిక్షలు విధించారు. వందలాది యువతులపై, మహిళలపై అత్యాచారాలు చేశారు. వాళ్ల రొమ్ముల్ని కోశారు. గర్భవతి మహిళలను చంపి వాళ్ల పొట్టల్ని చీల్చి పిండాల్ని గోడలకు వేలాడదీశారు. సల్వాజుడుం గూండాలు పాల్పడిన దారుణాలు, నీచపు చర్యల గురించి వింటే సభ్య సమాజం సిగ్గుతో తలవంచుకుంటుంది. వందల కోట్ల స్థిర, చర ఆస్తులను దోచుకున్నారు, లేదా తగులబెట్టారు. ఆశపెట్టి, బెదిరించి, భయపెట్టి వేల మంది ఆదివాసీ యువతను ఎస్‌పీఓలుగా తయారు చేశారు. తమ వేలుతో తమ కంటినే పొడుచుకునేలా చేసే, విభజించి పాలించే కుట్ర ఇది.

ప్రజా ఉద్యమాన్ని, ప్రజా యుద్ధాన్ని నిర్మూలించే లక్ష్యంతో రాహత్ శిబిరాల పేరుతో నిర్బంధ శిబిరాలను ఏర్పాటు చేశారు. గ్రామాలపై నిరంతరం దాడులు చేస్తూ 80 వేలకు పైగా ప్రజలను పశువులను తోలుకుపోయినట్టుగా ఆ శిబిరాల్లోకి తోలుకుపోయారు. అక్కడ వాళ్ల జీవితం జైల్లోని ఖైదీల కంటే అధ్వాన్నంగా వుండేది. జుడుం గూండాలు, సాయుధ బలగాలు మహిళలపై చేసే దారుణ అత్యాచారాలు, పీడన సర్వ సాధారణ విషయంగా వుండేది. పార్టీ, ప్రజాస్వామిక వాదులు చేసిన నిరంతర ప్రయత్నాల మూలంగా, కష్టభరితమైన ఆ బందీ జీవితాలను భరించలేక ఆ శిబిరాల నుండి పారిపోయి తమ గ్రామాలకు తిరిగి వెళ్లారు. ఇంతే కాదు లక్షకు పైగా ప్రజలు ప్రభుత్వ సాయుధ బలగాల దాడులకు, మారణ కాండలకు, బూటకపు ఎన్‌కౌంటర్లకు, అత్యాచారాలకు, యాతనలకు భయపడి తమ సర్వస్వం వదులుకొని తెలంగాణా, ఆంధ్ర, ఒడిశాలకు వలసపోయారు. అక్కడ వాళ్లు ఇప్పటికీ నిర్వాసిత జీవితాన్ని గడుపుతున్నారు. సల్వాజుడుం దాడుల్లో దాదాపు ఒక లక్ష మంది ప్రజలు నిలువ నీడ కోల్పోయి అడవుల్లో తిరుగుతూ జీవన్మరణ పోరాటం చేశారు. 'మావోయిస్టు ఉద్యమం కొనసాగుతున్న ఇరవై అయిదేళ్లలో ఒక్క ఆదివాసీ ఇల్లు కూడా తగులబడలేదు. కానీ నాలుగేళ్ల సల్వాజుడుం కాలంలో పదుల వేల ఇండ్లను తగులబెట్టారు, లక్షల మందికి నిలువ నీడ లేకుండా చేశారు' అని సల్వాజుడుం గురించి ఒక ఛత్తీస్‌గఢ్ మేధావి వ్యాఖ్యానించడాన్ని ఇక్కడ చెప్పుకోవడం సముచితంగా వుంటుంది. ఇక్కడ గుర్తు పెట్టుకోవాల్సిన విషయమేంటంటే, భయోత్పాతాన్ని సృష్టించిన ఈ సల్వాజుడుంను ప్రజలు స్వచ్ఛందంగా చేపట్టిన శాంతియుత అభియాన్‌గా ప్రచారం చేశారు. దీనిని బట్టి సల్వాజుడుం-2 ఎంత శాంతియుతంగా వుంటుందో అంచనా వేయడం కష్టం కాదు.

బలమైన ప్రజా ఉద్యమం, ఉధృతమైన ప్రజా యుద్ధం సల్వాజుడుంను దృఢంగా ఎదుర్కొన్నాయి. దేశ వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా ప్రగతిశీల, ప్రజాస్వామిక సంఘాలు, మేధావులు, రచయితలు, న్యాయవాదులు, పాత్రికేయులు సల్వాజుడుంకు వ్యతిరేకంగా గొంతెత్తారు. వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేశారు. న్యాయస్థానాల్లోనూ పోరాడారు. వీటన్నింటి ఫలితంగా ఆఖరికి ప్రభుత్వం సల్వాజుడుంను ఆపుకోవాల్సి వచ్చింది.

**ఆపరేషన్ గ్రీన్‌హంట్:** 2009, ఆగస్టు నుండి ప్రారంభమైన ఫాసిస్టు సైనిక నిర్బంధ అభియాన్ ఆపరేషన్ గ్రీన్‌హంట్‌లో భాగంగా ఉద్యమ ప్రాంతమంతటా కార్పెట్ సెక్యూరిటీ వలను పరుస్తున్నారు. పదుల సంఖ్యలో పోలీసు, అర్ధ సైనిక బలగాల బెటాలియన్లను మోహరిస్తూ, వందలాది క్యాంపులను, పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నారు. గ్రామాలపై దాడులు చేయడం రోజువారీ దినచర్య అయింది. దివాళాకోరు లొంగుబాటు విధానాన్ని చురుగ్గా అమలు చేస్తున్నారు. ఎడ్స్‌మెట్ట, సార్కెన్‌గూడ వంటి హత్యాకాండల ద్వారా ప్రజలను భయభ్రాంతులను చేసే కుట్రలకు పాల్పడుతున్నారు.

పార్టీ నేతృత్వంలో పీఎల్‌జీఏ, జనతన సర్కార్లు, ప్రజా సంఘాలు, ప్రజలు అసంఖ్యాక త్యాగాలు చేస్తూ సాహసంతో ఆపరేషన్ గ్రీన్‌హంట్‌ను ఎదుర్కొంటున్నాయి. దీనిని ప్రజల మీద యుద్ధంగా పేర్కొంటూ దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గ సంఘాలు, మావోయిస్టు పార్టీలు, సంఘాలు, మానవ హక్కుల సంఘాలు, మేధావులు, ప్రగతిశీల ప్రజాస్వామ్య శక్తులు, ప్రసార మాధ్యమాలు ఈ పాశవిక అభియాన్‌కు వ్యతిరేకంగానూ, దేశంలో కొనసాగుతున్న ప్రజా యుద్ధానికి మద్దతుగానూ అపూర్వ స్థాయిలో ముందుకు వస్తున్నాయి. మునుముందు కూడా ఇది కొనసాగడమే కాక మరింత బలోపేతమవుతుందని మేం ఆశించడమే కాదు సంపూర్ణంగా విశ్వసిస్తున్నాం.

**టాటా ఎస్సార్‌ల ప్రాయోజితం:** ఇక్కడ గుర్తు తెచ్చుకోవాల్సిన విషయం ఏంటంటే సల్వాజుడుంను, బందీ శిబిరాలను నిర్వహించడం కోసం టాటా, ఎస్సార్ కంపెనీలు సీఎస్ఆర్ – కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పేరుతో కోట్ల మొత్తాన్ని కేటాయించారు. ఈ కంపెనీల తరపున ప్రచారం చేయడానికీ, ప్రజలను బలవంతంగా రాజీపర్చడానికి అప్పటి ప్రతిపక్ష నేత, ప్రజా వ్యతిరేకి మహేంద్ర కర్మ, అధికార పక్షానికి చెందిన ఎంపీ బలిరాం కశ్యప్ వంటి వాళ్లకు పెద్ద మొత్తాలు ఇచ్చారు. నిస్సందేహంగా ఇప్పుడు కూడా ఈ కంపెనీలు తమ ప్రాజెక్టులు త్వరితగతిన ప్రారంభం అయ్యేలా చేసుకోవడానికి వికాస్ సంఘర్ష్ సమితి పేరుతో మళ్లీ సల్వాజుడుంను స్పాన్సర్ చేస్తున్నారు. ఇటీవల దైనిక్ భాస్కర్ పత్రికలో వచ్చిన ఒక కథనం ఇలా వుంది. గిరిధారి నాయక్ అనే సీనియర్ ఐపీఎస్ అధికారి సమీప భవిష్యత్‌లో రాష్ట్ర

డీజీపీ అవుతాడనే, దుర్గేశ్ మిశ్రా అనే సీనియర్ ఐఏఎస్ అధికారి పారిశ్రామిక కార్యదర్శి అవుతాడనే ముందస్తు అంచనాలతో ఎస్సార్ కంపెనీ వాళ్లను మంచి చేసుకోవడానికి ప్రయత్నించింది, లక్షలతో వాళ్లను సత్కరించిందన్నదే ఆ వార్త. దీనిని బట్టి కార్పొరేట్ కంపెనీల పని విధానం సులువుగా అంచనా కట్టగలం. టాటా, ఎస్సార్, నికో, జిందల్, మిత్తల్, టీపీజీ తదితర దేశీయ, విదేశీయ కార్పొరేట్ శక్తుల భారీ గనులు, భారీ పరిశ్రమలకు సంబంధించిన మొత్తం ప్రాజెక్టులకు వ్యతిరేకంగా, మన విస్థాపనకు వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేసి మాత్రమే జల్ జంగల్ జమీన్, వనరులను కాపాడుకోగలం.

**అపీల్:** మొదటి రెండు జన్‌జాగరణ్, సల్వాజుడుంలను ఓడించిన తమ గత అనుభవాలూ, పాఠాలపై ఆధారపడి ప్రస్తుత సల్వాజుడుంను కూడా దృఢంగా ఎదుర్కొని ఓడించాలని మా పార్టీ, దండకారణ్య పోరాట ప్రజలకు పిలుపునిస్తోంది.

బస్తర్ ఆదివాసుల, గైరాదివాసుల అస్తిత్వానికి అతి పెద్ద ముప్పుగా ముందుకు రాబోతున్న ఈ ప్రజా వ్యతిరేక అభియాన్‌లో చేరకుండా దూరంగా వుండడమే కాకుండా, దీనికి వ్యతిరేకంగా దృఢంగా నిలబడాలని ఆదివాసీ, గైరాదివాసీ సామాజిక సంఘాలకు, సర్వ ఆదివాసీ సమాజానికి, సర్వ సమాజానికీ మేం మనవి చేస్తున్నాం.

ఈ నిర్బంధ, వినాశకర, ఫాసిస్టు, నిర్మాణ అభియాన్‌కు వ్యతిరేకంగా గళమెత్తాలని, ఆందోళనలు చేపట్టాలని, ప్రజల జల్-జంగల్-జమీన్‌లను, వనరులను, ఆదివాసీ అస్తిత్వాన్ని, స్వాభిమానాన్ని పరిరక్షించడంలో ముందుకు రావాలని, మేం రాష్ట్ర, దేశ, ప్రపంచ ప్రగతిశీల, ప్రజాస్వామ్య, మానవ హక్కుల, సామాజిక సంఘాలకు, మేధావులకు, రచయితలకు, కళాకారులకు, అధ్యాపకులకు, న్యాయవాదులకు, పాత్రికేయులకు విజ్ఞప్తి చేస్తున్నాం.

ఇప్పుడు మరొకసారి శాంతి, అభివృద్ధిల పేరుతో సల్వాజుడుం భయోత్పాతం, దౌర్జన్యాలు ప్రారంభం కానున్నాయి. దీన్ని ఓడిస్తేనే బస్తర్ అస్తిత్వాన్ని కాపాడుకోగలం. ప్రజా యుద్ధం, ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయడం చేయడం ద్వారానే దీనిని ఓడించగలం. తద్వారా ప్రజా రాజ్యాధికార అంగాలైన క్రాంతికారీ జనతన సర్కార్లను బలోపేతం చేయగలం, విస్తృతం చేయగలం. అప్పుడే నిజమైన అర్థంలో దండకారణ్య ప్రజల స్వపరిపాలన, నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది.

**దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ,**

**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)**